ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల అభివృద్ధి

విశాలాంధ్ర - కోటవురట్ల: ప్రజలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో గ్రామ పంచాయితీ కార్యదర్శులు సచివాలయం సిబ్బందికి గ్రామాల పురోగతిపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్మూలనకు తగు చర్యలు తీసుకుని పరిసరాల పరిశుభ్రతను నిరంతరం పాటించాలన్నారు. ఇంటి పన్ను, భూమిశిస్తూ గ్రామాల్లో కుటీర పరిశ్రమలు ఏర్పాటు ద్వారా కూడా ఆదాయాన్ని పెంచుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రఘురాం, వ్యవసాయ శాఖ అధికారి సరోజినీ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికులపై కేంద్రం తీరు ఘోరం

విశాలాంధ్ర - అనకాపల్లి: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం సిపిఐ కార్యాలయం నుంచి నాలుగు రోడ్లు, ఎన్టీఆర్ విగ్రహం మీదగా ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి మెయిన్ రోడ్డుపై మానవహారంగా ఏర్పడి సార్వత్రిక సమ్మె నిర్వహించారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజాన దొరబాబు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మాకిరెడ్డి రాము నాయుడు మాట్లాడుతూ భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్దించాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, ముఠా కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి, స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారం చేపట్టిన తర్వాత దేశ సంపద కార్పొరేట్ వ్యక్తులకు కట్టబెట్టే విధంగా ప్రయత్నాలు చేస్తుందని ఇప్పటికే ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటుపరం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు త్రినాథ్ , భద్రరావు , వీరాచారి, ఉరిగిటి చైతన్య, వియ్యపు రాజు, కోరుబిల్లి శంకర్రావు, విత్తనాల పోతురాజు, జీ. ఫణీంద్ర కుమార్, బి బాబ్జి, ఎం సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు పంచాయతీలో.....

దేశవ్యాప్త జాతీయ సమ్మెలో అనకాపల్లి మండలం కొత్తూరు పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు. పంచాయితీ కార్యాలయం ఎదుట ధర్నాను ఉద్దేశించి ఏఐటీయుసి జిల్లా గౌరవాధ్యక్షులు వై.ఎన్. భద్రం మాట్లాడుతూ కొత్తూరు పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు నాలుగు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం దుర్మార్గమన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి ఈ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కలిగొట్ల నాయుడు, చెవ్వేటి నేస్తాలు, కారు సత్తిబాబు, చేతల లక్ష్మి, పెదపూడి జయలక్ష్మి, సూరిబాబు, నాగేషు, ఏఐటియుసి నాయకులు మత్సుర్తి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల ఆధ్వర్యంలో:

జాతీయ సమ్మెలో నాయుడు వీధి ఏఐటియుసి అనుబంధ ఆటో స్టాండ్ కార్మికులు పాల్గొన్నారు. ఈ సమ్మెను ఉద్దేశించి రైతు సంఘ నాయకులు కోరుబిల్లి శంకర్రావు, ఏఐటియుసి నాయకులు తాకాసి వెంకటేశ్వరరావు, శ్రీరామదాసు అబ్బులు, చిన్ని, వైఎన్ భద్రం మాట్లాడుతూ ఆటో కార్మికులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, ఎఫ్‌సి, లైసెన్సులు జారి చేసే అధికారాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో ఒమ్మి సైదులు, శ్రీను, శ్రీరామ్, నాని, సంతోష్ పాల్గొన్నారు.

చోడవరం స్టాండ్ ఆటో కార్మికులు:

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అనకాపల్లి చోడవరం బస్టాండ్ వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆటో కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. ఆటో కార్మికులకు వాహన మిత్ర 15 వేల రూపాయలు జమ చేయాలని, ఆటో డ్రైవర్ల పై అక్రమ కేసులు ఎత్తివేయాలని, ఎఫ్సీలు లైసెన్సులు ప్రైవేట్ సంస్థలకు ఇవ్వడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షులు వై ఎన్ భద్రం, అబ్బులు, వెంకటేశ్వరరావు, శంకరరావు, సూరిబాబు పాల్గొని మాట్లాడారు. ఆటో కార్మికులు పెద్దింటి నాగేశ్వరరావు, కే.నాగేశ్వరరావు, ఎస్.రమణ, పి.తాతారావు, పి.దుర్గారావు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో:

దేశవ్యాప్త జాతీయ సమ్మెలో బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసి) కార్మికులు పాల్గొన్నారు. ఏఐటియుసి నాయకులు శ్రీరామదాసు అబ్బులు మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును ప్రభుత్వం నిలిపివేసిందని వెంటనే బోర్డును పునరుద్ధరించి చనిపోయిన భవన నిర్మాణ కార్మికుల భీమా పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మొల్లేటి ఈశ్వరరావు, ఓమ్మి సూరిబాబు, పల్ల ముత్యాల రావు , ఏఐటియుసి నాయకులు భద్రం, వెంకటేశ్వరరావు, కోరుబిల్లి శంకర్రావు, ముక్కామల చిన్ని పాల్గొన్నారు.

నర్సీపట్నం: సీపీఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తగా వామపక్ష సార్వత్రిక సమ్మె పిలుపులో భాగంగా నర్సీపట్నం ఆర్డిఓ కార్యాలయం నుండి ర్యాలీగా శ్రీ కన్య కూడలి వద్ద నిరసన చేపట్టడం జరిగింది. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పాలన దేశంలో ఉన్న అన్ని వర్గాల కార్మికులను, ప్రజా రైతాంగాను, విశాఖ స్టీల్ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్మిక కష్టజీవుల కుటుంబాలను బిజెపి నరేంద్ర మోడీ అంబానీ ఆదాని ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలు కేంద్ర ప్రభుత్వం కార్మిక కష్టజీవుల కుటుంబాలను పొట్టన పెట్టుకుందన్నారు. విశాఖ స్టీల్ ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు చట్టాలను కొనసాగించాలని, స్కీం వర్కర్స్‌ను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం 26,000 చెల్లించాలని, ముఠా కార్మికుల బోర్డు ఏర్పాటు చేయాలని, రైతుల పండించే పంట గిట్టుబాటు ధర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నర్సీపట్నం నియోజవర్గం మండల కార్యదర్శిలు జి.గురుబాబు, కె.లక్ష్మి,జీ రాధాకృష్ణ, నల్లబెల్లి శ్రీరామ్మూర్తి, అంకంరెడ్డి చిన్ననాయుడు, రైతు, కార్మిక జిల్లా సీనియర్ నాయకులు, మేకా సత్యనారాయణ, శివలంక కొండలరావు, అంగన్ వాడి యూనియన్ మణి పులగం రామనాజి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు.చోడే శ్రీనివాసరావు, మేకా భాస్కరరావు, డి.భవాని పాల్గొన్నారు.

నాతవరం: నాతవరం మండల కేంద్రంలో సిఐటీయు అధ్వర్యంలో బుధవారం ఆశా, అంగన్‌వాడీ, మిడ్డేమీల్ తదితర సంఘాల సభ్యులు కలిసి నాతవరం ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి తాహీశల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చారు. ఈ సందర్భంగా లేబర్ కోడ్స్ రద్దు చేయూలని, స్కీమ్ వర్కర్లుకు సంక్షేమ పథకాలును అమలు చేయూలని, ఉద్యోగ బద్రత కల్పించాలని, కనీసవేతనాలు అమలు చేయూలి డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి యూనియన్ నాయకులు సత్యవతి, వసంతా, రాజేశ్వరి, ఆశా నాయకులు లక్కి, లక్ష్మిబాయ్, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట: కేంద్ర ప్రభుత్వం కీలకమైన నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని సిఐటియు దేశవ్యాప్తంగా చేపట్టిన సమ్మెలో భాగంగా మండలంలోని వడ్డాది గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ), ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్థానిక మూడు రోడ్లు జంక్షన్ వద్ద కార్మికుల ధర్నా కార్యక్రమం చేపట్టారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని, రైతులకి ఖరీఫ్ సీజన్లో పెట్టుబడి సాయం కింద సూక్ష్మ రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు, వరి సూరిబాబు, రావాడ రాము, రెడ్డి రాము, కొండబాబు, శ్రీరామమూర్తి, దాసరి రాము పాల్గొన్నారు.

చోడవరం: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు నిరసిస్తూ దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ అవుట్ గేట్ వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ), ఏఐటియుసి ఆధ్వర్యంలో కార్మికులు బుధవారం ధర్నా చేపట్టారు. ఈ మేరకు కార్మిక నేత రెడ్డిపల్లి మాట్లాడుతూ కార్మికుల యొక్క 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, అసంఘటిత రంగ కార్మికులకు సమగ్రమైన చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికుల యొక్క హక్కుల్ని కాల రాస్తున్నారని, తోపుడు బళ్ళ కార్మికులకు సమగ్రమైన చట్టం చేయాలని, భవన నిర్మాణ కార్మికుల సభ్యత్వం జమ చేయాలని, వారికి రావలసిన రాయితీలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆబోతుల శ్రీనివాసరావు, నాగులపల్లి గోవింద, కోన నూకరాజు, సింగంపల్లి దుర్గారావు, అప్పారావు, దుర్గాప్రసాద్, సిఐటియు జిల్లా కార్యదర్శి వీవి శ్రీనివాసరావు, ఎం.డి.ఎం. రాష్ట్ర అధ్యక్షురాలు గూనూరు వరలక్ష్మి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు బి.రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వి.మాడుగుల: కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్త తలపెట్టిన సమ్మె బుధవారం మాడుగులలో పాక్షికంగా జరిగింది. మండలంలోని అంగన్వాడి టీచర్లు, సహకార సంఘాలు ఉద్యోగులు, అన్ని రకాల కార్మికులు మాడుగులలో ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడ్డారు. ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ పిలుపుమేరకు అన్ని సంఘాల స్టేట్ యూనియన్ పిలుపుమేరకు ఈ సమ్మె చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాడుగుల బ్రాంచి పరిధిలోగల సహకార ఉద్యోగులు బొడ్డేటి లక్ష్మణరావు, బోరా ఈశ్వరరావు, తూరుబిల్లి సత్యనారాయణ. ఎన్.శాంతి, ఎన్‌వి.రమణ, బలిరెడ్డి అప్పలరాజు, ఈశ్వరరావు, పోతు రమేష్, బంటు రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

కే.కోటపాడు: దేశవ్యాప్త సమ్మె సందర్భంగా బుధవారం సిఐటీయు ఆధ్వర్యంలో స్థానిక అంగన్వాడి, ఆశ వర్కర్స్, మధ్యాహ్నం భోజనం కార్మికులు, పంచాయతీ కార్మికులు, కోపరేటివ్ ఎంప్లాయిస్, రైతులు, చేతివృత్తిదారులు సమ్మెలో పాల్గొన్నారు. అనంతరం ర్యాలీ చేపట్టి స్థానిక మూడు రోడ్ల జంక్షన్లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటీయు మండల కార్యదర్శి ఈర్లే నాయుడు బాబు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్ తక్షణమే రద్దు చేయాలని, కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రాజకీయ వేధింపులు ఆపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కోశాధికారి గండి నాయుడు బాబు, అంగన్వాడి జిల్లా గౌరవ అధ్యక్షులు జి.కుమారి, అంగన్వాడి ప్రాజెక్టు కార్యదర్శి పి.భవాని, ఎం.లక్ష్మి, ఆశ వర్కర్స్ ఎస్.కుమారి, రాళ్లపల్లి పైడితల్లమ్మ, ఎం.సీత, ఎస్.సన్యాసమ్మ తదితరులు పాల్గొన్నారు.

పరవాడ: లేబర్ కోడ్‌లు రద్దు, కార్మిక చట్టాల పునరుద్ధరణకై కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు స్థానిక ప్రజా సంఘాలు, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పరవాడలో బుధవారం సమ్మె నిర్వహించారు. ఈ సమ్మెలో భాగంగా లంకెలపాలెం కూడలిలో రాస్తారోకో నిర్వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు కె.లోకనాధం మాట్లాడుతూ పోరాటాల ద్వారా సాధించిన కార్మిక చట్టాలను యాజమాన్యాలకు అనుకూలంగా మార్చడం ధర్మార్గం అన్నారు. పరవాడ సబ్ స్టేషన్ కూడలిలో సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీలు రాస్తారోకో నిర్వహించారు. మానవహారంలా ఏర్పడి తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడం అన్యాయమన్నారు. అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, వివో ఏలు, వీఆర్ఏలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు వివి రమణ, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పి. మాణిక్యం, వివిధ యూనియన్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు. సిఐటియు సహాయ కార్యదర్శి కె. బాల సూర్య ఆధ్వర్యంలో సింహాద్రి ఎన్టీపీసీ వద్ద బుధవారం నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వి.పి నాయుడు, పెంటారావు, రామారావు, గోవిందరాజు, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలి: దేశవ్యాప్త కార్మిక సమ్మెలో భాగంగా యలమంచిలిలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ వివిధకార్మిక సంఘాలు భారీ ర్యాలీ మానవహారం చేసి మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు గని శెట్టి ఏసుదాసు పాల్గొని మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ కూడా పర్మినెంట్ చేయాలని అన్నారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని లేబర్ కోడ్లు ను రద్దుచేసి కార్మిక చట్టాల అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక వ్యతిరేక విధానాలు విడనాడి కార్మికుల సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం దిమిలి రోడ్డు జంక్షన్‌లో కార్మికుల పెద్ద ఎత్తున మానవహారం చేసి యలమంచిలి మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మున్సిపల్ కార్మికులు, ఆటో మోటారు, భవన నిర్మాణ, పంచాయతీ రైస్ మిల్ ముఠా కార్మిక సంఘం, తదితర కార్మిక సంఘాల నాయకులు వై నూకరాజు, సిహెచ్ వెంకటరమణ, డి మహేష్, సూరిబాబు, పవన్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చీడికాడ: దేశవ్యాప్త కార్మిక సమ్మెలో భాగంగా మండలకేంద్రంలోని ప్రజాసంఘాలు అద్వర్యంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటీయు ఆర్.దేముడు నాయుడు మాట్లాడుతూ లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, బిల్డింగ్ ముఠా ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామి కూలిలకు 200 రోజులు పని 600కూలి ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఉద్యోగులు సంఘం నాయకులు బి.నాగరాజు, అంగన్వాడి యూనియన్ రాజులమ్మ, ఆశ వర్కర్ యూనియన్ కామాక్షి, కొండమ్మ మధ్యాహ్నం భోజనం వర్కర్స్ లక్ష్మి, వరలక్ష్మి, రమణమ్మ, వెలుగు వివోఏలు సూరిబాబు, అప్పలనాయుడు, వీఆర్ఏ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

కోటవురట్ల: అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, వెలుగు సిబ్బంది, ఇతర ప్రభుత్వ, ప్రైవేటు సెక్టార్లలో పనిచేస్తున్న కార్మికులంతా వారి సమస్యల పరిష్కారానికి కదం తొక్కారు. కార్మిక సంఘాల పిలుపు మేరకు బుధవారం అంగన్వాడి, ఆశ, వెలుగు, ప్రభుత్వ ప్రైవేటు సెక్టార్లలో పనిచేస్తున్న కార్మికులంతా ఎంపీడీవో కార్యాలయం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేసి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మికుల వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు, అంగన్వాడి ఆశా కార్యకర్తలు వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలి

విశాలాంధ్ర - వి. మాడుగుల: పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలని మాడుగుల ఎంపీడీఓ కొంకి అప్పారావు అన్నారు. మండంలోని సాగరం గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. అనంతరం వాటర్ ట్యాంకులను పరిశీలించి క్లోరినేషన్‌పై దృష్టిసారించాలని సూచించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సర్పంచ్ కొట్ని జయమ్మ సన్యాసినాయుడు, పంచాయతీ కార్యదర్శి హుస్సేన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అచ్యుత్‌కుమార్ పాల్గొన్నారు.

హెరిటేజ్ పాడిరైతులకు ఏరువాక బోనస్

విశాలాంధ్ర - అచ్యుతాపురం: హెరిటేజ్ డెయిరీ పాడిరైతులకు ఏరువాక బోనస్ 3.26 కోట్లు (3 కోట్ల 26 లక్షలు) విడుదల చేసినట్లు జోనల్ మేనేజర్ వి.దివాకరరావు అన్నారు. బుధవారం ఆయన అచ్యుతాపురం హెరిటేజ్ ప్లాంట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడిరైతుల అభివృద్ధికి హెరిటేజ్ పాటుపడుతుందన్నారు. డెయిరీ రీజనల్ మేనేజర్ వి.తులసినాయుడు మాట్లాడుతూ హెరిటేజ్ పాడిరైతులకు ఎటువంటి షూరిటీ లేకుండా 24 గంటల్లో ఆన్లైన్ ద్వారా రుణాలు అందిస్తామన్నారు. హెరిటేజ్ పాడిరైతులకు ఉచిత బీమా సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ మనోహర్, మేనేజర్ కూండ్రపు శేషు పాల్గొన్నారు.

గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - పాయకరావుపేట: పాయకరావుపేట శాఖ గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుర్రు కుమార్ రాజా ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంథాలయం పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి గ్రంథాలయ అధికారి వి.ఆనంద్, పాయకరావుపేట ఇంచార్జ్ గ్రంథాలయ అధికారి వామాల లక్ష్మణరావు పాల్గొన్నారు.

టీ దుకాణం దగ్ధం

విశాలాంధ్ర - కశింకోట: మండలంలోని జీ.భీమవరం గ్రామంలో మంగళవారం రాత్రి ద్వారపురెడ్డి ఆదినారాయణకి చెందిన టీ దుకాణం పాక విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమయ్యింది. దీంతో పాకలో ఉన్న సామాన్లు కాలి బూడిదయ్యాయి. సుమారు 50 వేలు రూపాయలు నష్టం వాటిల్లిందని బాధితుడు తెలిపాడు. అగ్ని ప్రమాదం సమాచారం అందించడంతో అనకాపల్లి అగ్ని మాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేసింది. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు ఆదినారాయణ కోరారు.

ఎన్టీఆర్ కాలనీలో బోర్ వెల్ నిర్మాణ పనులు ప్రారంభం

విశాలాంధ్ర - సబ్బవరం: మండలంలోని పైడివాడ అగ్రహారం గ్రామపంచాయతీ ఎన్టీఆర్ కాలనీలో త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలను దృష్టిలో పెట్టుకొని స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ఆదేశాలతో మండల ప్రజా పరిషత్ సాధారణ నిధులు ద్వారా బోర్ వెల్ ను మంజూరు చేశారు. ఈ సందర్భంగా బుధవారం బోర్ వెల్ నిర్మాణ పనులు గ్రామ నాయకులు,పెద్దలు బోరును ప్రారంభించారు. ఈ బోర్ వెల్ నిర్మాణం చేయడం వల్ల కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వద్దాది అప్పలరాజు, ఎంపీటీసీ సభ్యులు సీరం అప్పలరాజు, మాజీ ఎంపీటీసీ సభ్యులు అక్కిరెడ్డి రామలక్ష్మి దుర్గినాయుడు, గండ్రెడ్డి అప్పారావు, సరిపల్లి విష్ణు, కోన సత్యనారాయణ, గొంతిన పైడిరాజు, గండ్రెడ్డి వెంకట రమణ, అక్కిరెడ్డి అచ్చిబాబు, అప్పలరాజు, కృష్ణంరాజు, పెద్ద చిన్నోడు, రాపర్తి కొండబాబు, మడక సూరిబాబు, బొబ్బరి సత్యారావు, అమ్మతల్లి, సూరిబాబు, సరిపల్లి వెంకటరమణ, నూకరాజు, గ్రామ పెద్దలు ఎన్టీఆర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

తోటాడలో గిరి ప్రదక్షిణ

విశాలాంధ్ర-మునగపాక: మండలంలోని తోటాడ శ్రీ ఆదినారాయణస్వామి రాజయోగాశ్రమం ట్రస్ట్ ఆధ్వర్యంలో గురుపూర్ణిమ మహోత్సవాల్లో భాగంగా బుధవారం గిరిప్రదక్షిణ నిర్వహించారు. ఇక్కడి ఓంకార పీఠం వద్ద పూజ్య గురుదేవుల ఆశీస్సులతో ప్రారంభమై త్రిమూర్తుల ఆలయం,పాటిపల్లి కోలనీ,వరాహలక్ష్మీ నృసింహస్వామి ఆలయం,కాకరాపల్లి,నారాయుడుపాలెం మీదుగా తిరిగి ఓంకార పీఠం వరకు ప్రదక్షిణ కొనసాగింది. మేనేజింగ్ ట్రస్టీ సూరిశెట్టి సుషుమ్న కుమార్ పర్యవేక్షణలో భక్తులు భజె ఓంకార నాధంతో ముందుకు కదిలారు. తోటాడ పరిసర గ్రామాల భక్తులు,ఆశ్రమ వాసులు వందలాదిగా తరలివచ్చి గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా గురువారం ఓంకార పీఠం ప్రాంగణంలో గురుమూర్తుల చిత్ర పటాలతో పాటు వ్యాసమహర్షి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మధ్యాహ్నం అన్నసమారాధన ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

స్నేహితుడు కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర- సబ్బవరం: మండలంలోని ఆసకపల్లి పంచాయతీ శివారు ఎరుకునాయుడుపాలెం గ్రామానికి చెందిన రాపర్తి త్రినాథ్ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1999-2000 లో పదో తరగతి చదివాడు. ఇటీవలి అనారోగ్యంతో అతను మరణించాడు. విషయం తెలుసుకున్న తోటి విద్యార్థులు బుధవారం నిర్వహించిన త్రినాథ్ సంతాపసభ కు వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూర్వ విద్యార్థుల నుండి సేకరించిన రూ. 36000 త్రినాథ్ భార్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పెనుగొల్లు పిఎసిఎస్ ఛైర్మన్‌కు సన్మానం

విశాలాంధ్ర - యస్.రాయవరం: పెనుగొల్లు ప్రాథమిక వ్యవసాయ పరపతి బ్యాంకు ఛైర్మన్‌గా నియమించబడ్డ రెడ్డి పవన్ కుమార్ ను జనసేన నాయకులు సన్మానించారు. బుధవారం అడ్డు రోడ్డులో ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. బ్యాంకు అభివృద్ధికి కృషి చేసి మంచి పేరు తీసుకొని రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల యూత్ ప్రెసిడెంట్ లింగంపల్లి జ్యోతి కుమార్, జనసేన నాయకులు తేటకాలి అరవింద్, బోయిన నూకరాజు ,బొడ్డా నవీన్ మాలెం రాజు ,మదగల రాజు ,దాసరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎల్ పురంలో డ్రైనేజీలు, విద్యుత్ వ్యవస్థ అస్తవ్యస్తం

జడ్పీ సమావేశంలో గలమెత్తిన ఎంపీపీ

విశాలాంధ్ర - గొలుగొండ: గొలుగొండ మండలంలో ఏకైక మేజర్ పంచాయతీ అయినా ఏఎల్ పురం గ్రామంలో డ్రైనేజీ, విద్యుత్ వ్యవస్థలో అస్తవ్యస్తంగా ఉన్నాయని ఎంపీపీ గజ్జలపు మణికుమారి జడ్పీ సమావేశంలో గలమెత్తారు. విశాఖపట్నంలో బుధవారం జరిగిన జడ్పీ సమావేశంలో ఎంపీపీ మణికుమారి మాట్లాడుతూ ఎయల్ పురంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని దీంతో గ్రామంలోదోమల బారిన ప్రజలు పడి నరకయాతన అనుభవిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా దళితవాడలో అనేకచోట్ల విద్యుత్ వైర్లు వేలాడుతూ ప్రజలు ప్రాణాలు బలి తీసుకునేందుకు మృత్యువులా ఉంటున్నా సంబంధిత అధికారులు కనీసం స్పందించలేదన్నారు.

వరి సాగులో యాజమాన్య పద్ధతులు పాటించండి

విశాలాంధ్ర - యస్.రాయవరం: వరి సాగు చేసే రైతులు యాజమాన్యం పద్ధతులు పాటించాలని మండల వ్యవసాయ శాఖ అధికారిని డి. సౌజన్య సూచించారు .బుధవారం మండలంలోని సైతారుపేట గ్రామంలోని పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. అన్నదాత సుఖీభవ పథకం కింద లబ్ధిదారుల జాబితాలను రైతు సేవా కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచామని ఏమైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది రేవతి, దినకర్, రైతు మీసం అప్పలస్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

840 కేజీల గంజాయి స్వాధీనం: 4గురు అరెస్ట్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: జిల్లాలోని నక్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 42 లక్షల విలువగల 840 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని, నలుగురు నిందితులను అరెస్టు చేశారని ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. బుధవారం ఉదయం నక్కపల్లి ఇన్స్పెక్టర్ కె.కుమార స్వామి, ఎస్సై కె.సన్నీబాబుకి రాబడిన ఖచ్చితమైన సమాచారం మేరకు, నక్కపల్లి ఎస్సై కె.సన్నీబాబు పోలీస్ స్టేషన్ సిబ్బందితో నక్కపల్లి మండలం వెదుళ్లపాలెం జంక్షన్ వద్ద వాహన తనిఖీలలో (ఏపీ31 టిసి 7966) నెంబరు గల బోలెరో వాహనం, రెండు మోటార్ సైకిల్స్‌తో పాటు 840 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని నలుగురు ముద్దాయిలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. చింతపల్లి మండలం మామిడి పాలెం గ్రామానికి చెందిన సుక్రీ అర్జున్ అను వ్యక్తి తన స్నేహితుడైన కొదమ నాగరాజు (పెద్దపేట గ్రామం, రోలుగుంట మండలం), పాంగీ అర్జునరావు (పెద్దపేట గ్రామం, రోలుగుంట మండలం), వంతల సురేష్ (డేగలపాలెం గ్రామం, చింతపల్లి మండలం), అను వ్యక్తులతో ఒరిస్సా లోని జనబ ప్రాంతం లో గంజాయి ని కొనిపించి అక్కడ ఉయ్యాల బ్రిడ్జ్ వద్ద (ఏపీ31 టి సి7966)నెంబరు గల బోలెరో వాహనం లో మొత్తం 840 కేజి ల గంజాయిని, 20 బస్తాలతో లోడ్ చేయించి ధారకొండ, చింతపల్లి మీదగా డౌనూరు తీసుకువచ్చి, డౌనూరు చెక్ పోస్ట్‌కు ముందు పోలీస్ వారికి దొరక కుండా మనుషులతో తోటలలో ఉన్న కాలిబాట ద్వారా మోయించి మరలా డౌనూరు చెక్ పోస్ట్ దాటిన తరవాత మరలా బోలెరోలో లోడ్ చేయించి, నర్సీపట్నం, తాళ్ళపాలెం మీదగా కర్ణాటకకు తీసుకువెళుతుండగా నక్కపల్లి మండలం, వెదుళ్లపాలెం జంక్షన్ వద్ద సదరు గంజాయిని నలు గురు నిందితులను, పట్టుకోవడం జరిగిందన్నారు. మీడియా సమావేశంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహనరావు, నర్సీపట్నం సబ్ డివిజన్ డిఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాసరావు, నక్కపల్లి సీఐ కె.కు మార స్వామి, నక్కపల్లి ఎస్సై కె.సన్నీబాబు, నక్కపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

గల్లంతైన ఎర్రయ్య కుటుంబానికి పరామర్శ

విశాలాంధ్ర - అచ్చుతాపురం: సముద్రంలో గల్లంతైన మత్స్యకారుడు చోడిపల్లి ఎర్రయ్య కుటుంబానికి అండగా ఉంటామని జాతీయ మత్స్యకార సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మోస అప్పలరాజు అన్నారు. ఇటీవల సముద్రంలో చేపల వేటకు వెళ్లి గల్లంతైన పూడిమడక గ్రామానికి చెందిన చోడిపిల్లి యర్రయ్య కుటుంబాన్ని జాతీయ మత్స్యకార సంఘం నాయకులు బుధవారం పరామర్శించారు. పరామర్శించిన వారిలో మాజీ వైస్ ఎంపీపీ ఉమ్మిడి కాసులమ్మ అప్పారావు, జాతీయ మత్స్యకార సంఘం జనరల్ సెక్రటరీ ఓరుపుల శంకర్, అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షులు ఎరిపల్లి కిరణ్, జిల్లా యూత్ అధ్యక్షులు మైలపల్లి జగ్గారావు, మండలశాఖ అధ్యక్షుడు ఎరిపిల్లి అప్పన్న , మండల ఉపాధ్యక్షుడు గనగళ్ల అప్పలరాజు తదితరులు ఉన్నారు.

పంచాయతీ పురోగతి సూచికపై శిక్షణ

విశాలాంధ్ర - పాయకరావుపేట: పంచాయతీ పురోగతి సూచికపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ జయ ప్రకాశరావు శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణలో పంచాయతీలో చేయవలసిన అభివృద్ధి పై వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం కాదు... ప్రజా ప్రభుత్వం

- మాజీ ఎంపీ పప్పల చలపతిరావు

విశాలాంధ్ర-మునగపాక: రాష్ట్రంలో నడుస్తున్నది కూటమి ప్రభుత్వం కాదు... ప్రజా ప్రభుత్వం అని మాజీ ఎంపీ పప్పల చలపతిరావు,టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయి కృష్ణ అన్నారు.మండలంలో టి.సిరసపల్లి గ్రామంలో "సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక లోటు ఉన్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 80 శాతాన్ని మొదటి ఏడాదిలోనే అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి దక్కుతుందన్నారు.2019 ఎన్నికల్లో చదువుకునే పిల్లలందరికీ అమ్మ ఒడి ఇస్తామని చెప్పిన వైసీపీ ప్రభుత్వం,42 లక్షల మంది తల్లులకు మాత్రమే ఆ పథకాన్ని ఇచ్చి మోసం చేసిందని విమర్శించారు.తల్లికి వందనం కింద కూటమి ప్రభుత్వం 62 లక్షల మంది విద్యార్థులకు రూ.15 వేల చొప్పున అందించిందని,తొందర్లో అర్హులైన మరింత మంది విద్యార్థులకూ ఈ పథకాన్ని అందజేయడం జరుగుతుందని అన్నారు.ఎన్నికల్లో కూటమి ఇచ్చిన హామీలను నెరవేర్చలేరంటూ వైసీపీ,గోబెల్స్ ప్రచారం చేసిందని,ఇచ్చిన హామీలను అమలు చేయడం చూసి జగన్మోహన్ రెడ్డికి మైండ్ బ్లాంక్ అయ్యిందన్నారు.ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వాడే అసలైన నాయకుడని.. చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తూ ప్రజలకు చేరువయ్యారని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు ఆడారి మంజు,గవర కార్పోరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు,మాదిగ కార్పోరేషన్ డైరెక్టర్ డొక్కా నాగ భూషణం,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెంటకోట విజయ్,క్లస్టర్ ఇన్చార్జి ఆడారి జానకి,యూనిట్ ఇన్చార్జి మహేష్,తెలుగు యువత నాయకులు మోహన్,గ్రామ శాఖ అధ్యక్షులు పాలమరశెట్టి రాజు,దాడి జగన్నాధరావు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశావ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం

విశాలాంధ్ర - అనకాపల్లి: కార్మికులు కు వ్యతిరేకం గా తెచ్చిన 4లేబర్ కోడ్ లను రద్దు చేయాలనీ ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కోన లక్ష్మణ డిమాండ్ చేశారు. బుధవారం మున్సిపల్, సి డబ్ల్యూ సి కళా సీలు, ఆటో, భవన నిర్మాణరంగం, మెడికల్ తదితర రంగం కార్మికులు కోన లక్ష్మణ ఆధ్వర్యంలో చోడవరం బస్ స్టాప్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణకార్మికులు సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బంగారి రవి రిక్షా కార్మికులు సంఘం నాయకులు సూది కొండ మాణిక్యల రావు, ఆటో సంఘం నాయకులు పెద్ది రెడ్డి నాగేశ్వర రావు, కళాసి సంఘం అధ్యక్షులు రమణ, తాపీ మేస్త్రి సంఘం నాయకులు మారేడి పూడి సత్యనారాయణ,వివిధ సంఘలూ నాయకులు సింగపల్లి అజయ్, గుర్రం కృష్ణ మంత్రి నారాయణరావు పిల్ల నాయుడు దండి గణేష్,వెలుగుల బంగారు రాజు,గంటల రమణ,పల్ల అప్పారావు, డి స్వరూప్, బండ నూకరాజు, దేవర అప్పలకొండ,చందనాటి వీర అప్పారావు,,వెలగా అప్పారావు,ఏడాకుల రమణ, తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరం: దేశ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు, కార్మికుల న్యాయపరమైన హక్కులను కాపాడేందుకు సబ్బవరం లో బుధవారం

సార్వత్రిక సమ్మె చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు ఉప్పాడ సత్యవతి మాట్లాడుతూ కొత్త లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించుకోవాలని, ఆసంఘటిత రంగంలో కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో అసంఘటిత రంగ కార్మికులు, స్కీం వర్కర్లు నినాదాలు చేస్తూ స్థానిక దుర్గాలమ్మ గుడి నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం స్థానిక తహసీల్దార్ బి. చిన్నికృష్ణ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలోఅంగన్వాడీ వర్కర్ల సంఘం నాయకులు వివి రమణమ్మ, బి. రమణమ్మ,ఎం. వరలక్ష్మి, ఎస్. జగదీశ్వరి,ఎస్. పుష్పాదేవి, మిడ్ డే మీల్ వర్కర్ల సంఘం నాయకులు ఎస్. గౌరీ,ఆశా వర్కర్ల సంఘం నాయకులు ఎస్. గౌరీ, తోపుడు బళ్ళ సంఘం నాయకులు మొల్లేటి గౌరీశ్వరరావు, ఐకేపీ నాయకులు వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మునగపాక: కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని సిఐటీయు జిల్లా నాయకులు కె ఈశ్వరరావు డిమాండ్ చేశారు.దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం స్థానిక పిఎసిఎస్ ఫంక్షన్ హాల్ లో అంగన్వాడి,ఆశ,మధ్యాహ్న భోజన కార్మికులు,వివోఏ,వీఆర్ఏ లతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్ లు

కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మారడంతో పాటు కార్మిక వర్గానికి గుది బండగా మారాయి అన్నారు.కార్మికుల పని సమయం 8 గంటల నుండి 10 గంటల వరకు పెంచడానికి ఆయన తప్పుపట్టారు. దీనివలన కంపెనీలలో పనిచేసే మహిళలకు భద్రత లేకుండా పోతుందని వాపోయారు. అనంతరం స్థానిక మెయిన్ రోడ్డు గుండా ర్యాలీ నిర్వహించి స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఎస్.బ్రహ్మాజీ,జిల్లా ఆశ వర్కర్స్ యూనియ న్ కార్యదర్శి ఈ.పార్వతి,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు టెక్కలి జగ్గారావు,సంజీవరావు,వివోఏ సంఘ నాయకులు ప్రకాష్,అంగన్వాడీలు రామలక్ష్మి,జయలక్ష్మి,హేమలత,సరస్వతి,ఆశా వర్కర్లు కుమారి,జయ పద్మ తదితరులు పాల్గొన్నారు.

స్మశాన వాటికలో బోర్ వెల్ నిర్మాణ పనులు ప్రారంభం

విశాలాంధ్ర- సబ్బవరం : మండలంలోని సబ్బవరం మేజర్ పంచాయతీ శివారు పెదనాయుడుపాలెంలో గ్రామస్మశాన వాటికలో నీరు లేక చాలా ఇబ్బంది పడుతున్న ప్రజలును దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు గారి చొరవతో ఎంపీపీ నిధుల నుంచి స్థానిక ఎంపీటీసీ సభ్యులు సబ్బవరపు శ్రీను సహకారం తో సబ్బవరం మేజర్ పంచాయతీ పెదనాయుడుపాలెం గ్రామం 190 సర్వే నంబర్ గల శ్మశానం వాటిక లో బోర్వెల్ నిర్మాణ పనులును గ్రామ పెద్దలు, నాయకులు ప్రారంభించారు. ఈ బోర్వెల్ నిర్మాణ పనులు ప్రారంభించడంతో గ్రామ ప్రజలు ఆనంద వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో మేజర్ పంచాయితీ ఉప సర్పంచ్ మండల లక్ష్మణరావు, ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి

గండి దుర్గా ప్రసాద్, మూర్రి లక్ష్మణరావు, గండి పెథ దేముడు, గండి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలనలో తొలిఅడుగు

విశాలాంధ్ర , అచ్యుతాపురం , యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ , రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరావు ఆదేశాల మేరకు మండలంలో ఎర్రవరం , ఉప్పవరం , మల్లవరం గ్రామాలలో బుధవారం సుపరిపాలనలో తొలిఅడుగు ఇంటింటికి టీడీపీ కార్యక్రమం మండలపార్టీ అధ్యక్షులు పీలా తులసిరామ్ , టిడిపి శ్రేణులతో కలిసి ఇంటింటికి పర్యటించారు . ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందిస్తూ ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేస్తూ , చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు . ఈ కార్యక్రమంలో ఐటీడీపి ఇంచార్జ్ పతివాడ చిన్నయ్యనాయుడు , మండలకార్యదర్శి కాండ్రేగుల అప్పారావు , యూనిట్ ఇంచార్జు కలం ప్రసాద్ , కొలగాని శేసు , మాజీ ఎంపీటీసీ పీలా కాసుబాబు , గూడెల కనకారావు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

దుర్గానగర్‌లో సుపరిపాలన తొలి అడుగు

విశాలాంధ్ర - పాయకరావుపేట: పట్టణంలోని దుర్గానగర్ కాలనీలో సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల

అధ్యక్షుడు చించలపు ప్రదీప్, పట్టణ అధ్యక్షులు యాళ్ళ వరహాల బాబు, పెదిరెడ్డి చిట్టిబాబు, పెదిరెడ్డి శ్రీను, గూటూరు శ్రీనివాస రావు, జూరెడ్డి ప్రసాద్, చిక్కాల శ్రీను, మజ్జూరి నారాయణరావు, మల్లపురెడ్డి రమా కుమారి, మలిపెద్ది వెంకటరమణ, వీసం మహేష్, నాగు, వేములపూడి అప్పారావు, గొల్లపల్లి నాగు, చిరుకూరి ప్రేరాజు, నరేష్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

డెంగీ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - అనకాపల్లి: 80వ వార్డు పాత (23వ వార్డు) లో ఉన్న దేముడు తోట ప్రాంతంలో బుధవారం డెంగీ వ్యాధి వారోత్సవాల్లో భాగంగా సుంకరమెట్ట శ్రీ సత్యనారాయణ స్వామి శ్రీ సూర్యనారాయణ స్వామి వార్ల దేవస్థానం చైర్మన్, టీడీపీ వార్డు అధ్యక్షులు బొడ్డేడ మురళి, జనసేన పార్టీ అధ్యక్షులు సూరిశెట్టి రాముడు ఆధ్వర్యంలో డెంగీ జ్వరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కూటమి 80వ డివిజన్ అధ్యక్షులు బిఎస్ఎంకె.జోగినాయుడు, సూరిశెట్టి శ్రీనివాసరావు

పాల్గొన్న కార్యక్రమానికి యుపిసిహెచ్ ఎస్.వైద్యాధికారి డాక్టర్ జయదీప్ ఆ ప్రాంత ప్రజలకు డెంగీ జ్వరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జోగి నాయుడు మాట్లాడుతూ టైగర్ దోమ వల్ల డెంగీ వ్యాధి వస్తుందని జ్వరం, తలనొప్పి, చలి, కళ్ళు ఎర్రబడటం వంటి లక్షణాలతో పాటు రక్త కణాలు తగ్గిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు విల్లూరి రమణబాబు, బుద్ధ ఈశ్వరరావు, పొలిమేర మణి, జనసేన పార్టీ నాయకులు సూరిశెట్టి శివ, పెంటకోట మధు, సూరిశెట్టి శ్రీను ఏఎన్ఎం నాగజ్యోతి పాల్గొన్నారు.

పశుగ్రాస సాగుతో రైతుకు అధిక ఆదాయం

విశాలాంధ్ర - కోటవురట్ల: ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై అందిస్తున్న పశుగ్రాస పెంపకాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని పాములవాక పశు వైద్యాధికారి హరిప్రియ అన్నారు. పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా బుధవారం బికేపల్లి గ్రామంలో రైతులకు పశు గ్రాస పెంపకంపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం సబ్సిడీపై

అందిస్తున్న పశుగ్రాస విత్తనాలను గ్రామ సర్పంచ్ మండల తెదెపా అధ్యక్షులు పెట్ల లింగంనాయుడు ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేశారు. అనంతరం హరిప్రియ మాట్లాడుతూ పాడి రైతులు పశుగ్రాస విత్తనాలను పెంచినట్లయితే వాటి ద్వారా వచ్చే పోషకాలతో కూడిన ఆహారాన్ని పశువులకు అందించి అధిక పాల ఉత్పత్తిని పొందవచ్చు అన్నారు. తద్వారా రైతులకు అధిక ఆదాయం పెరుగుతుందన్నారు .ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న పశుగ్రాసాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెట్ల నరేష్, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో స్టూడెంట్ క్యాబినెట్ ఎన్నికలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో స్టూడెంట్ కేబినెట్ ఎన్నికలు అత్యంత ఉత్సాహభరితంగా, ప్రజాస్వామ్య స్ఫూర్తితో నిర్వహించారు. హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ బాయ్, డిప్యూటీ హెడ్ గర్ల్, సిసిఏ కెప్టెన్, స్పోర్ట్స్ కెప్టెన్ తదితర పదవుల కోసం విద్యార్థులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ మండల మాజీ అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు ముఖ్య అతిథిగా పాల్గొని తన తొలి ఓటుతో ఎన్నికల ప్రక్రియను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాణిక్యాలరావు, వైస్ ప్రిన్సిపల్ రమణ, డీన్ మనీష్, లక్ష్మీకాంతం, విజయ్, గౌరీ, కల్పన, ఝాన్సీ, గణేష్, సువర్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలంటూ నిరసన

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: మండలంలోని పెద్దమాదిన విశాఖపట్నం బస్సు సర్వీసును గతంలో మాదిరిగానే పెద్ద మదిన మొదలుకొని వయా కొండ పాలెం, కేపీ అగ్రహారం,బుచ్చయ్యపేట మీదుగా బస్సును తిరిగే విధంగా అధికారులు చొరవ చూపాలని ఈ బస్సు సౌకర్యం లేకపోవడం వలన గ్రామస్తులు తీవ్ర అవస్థలు పడుతున్నారని పలు గ్రామాల నాయకులు బుధవారం బస్సును ఆపి నిరసన తెలియజేశారు. ఈ గ్రామాల మీదగా బస్సు సర్వీస్ కొనసాగించకపోతే విశాఖపట్నం బస్సును పూర్తిగా నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ గున్నెంపూడి, పెద్ద మదిన, కే పి అగ్రహారం, కొండపాలెం గ్రామాల నుండి మండల స్థాయి నాయకులు సర్పంచులు గ్రామ ప్రజలు ఆందోళన చేపట్టారు.

గిరి ప్రదక్షిణ భక్తులకు ఎమ్మెల్యే అల్పాహారం పంపిణీ

విశాలాంధ్ర , అచ్యుతాపురం: సింహాచలం గిరి ప్రదక్షిణ చేస్తున్న సింహాద్రి అప్పన్న భక్తులకు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అల్పాహారాన్ని పంపిణీ చేశారు . బుధవారం విశాఖలో తెన్నేటి పార్కు వద్ద స్టాల్ ఏర్పాటు చేసి భక్తులకు సమోసా , బ్రెడ్ , టీ ఎమ్మెల్యే పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరి ప్రదక్షిణ చేసే భక్తులకు ప్రతి ఏటా భక్తులకు అల్పాహారాన్ని పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు . గిరి ప్రదక్షిణ చేసే భక్తులకు మంచి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉత్తరాంధ్ర వ్యవహారాలు సుందరపు సతీష్ కుమార్, రవి , కుటుంబ సభ్యులు , కూటమి నాయకులు , తదితరులు పాల్గొన్నారు .

సెక్యూరిటీ సిబ్బందితో బ్రాండిక్స్ దొరస్వామి ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర , అచ్యుతాపురం: బ్రాండిక్స్ ఇండియా అపెరల్ పార్క్‌లో విధులు నిర్వహిస్తున్న సుమారు 200 మంది సెక్యూరిటీ సిబ్బందితో బ్రాండిక్స్ భారతీయ భాగస్వామి దొరస్వామి బుధవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా దొరస్వామి సెక్యూరిటీ సిబ్బంది యోగక్షేమాలు , సంక్షేమ వసతులు , విధుల నిర్వహణలో ఎదుర్కొనే సమస్యలను అడిగి తెలుసుకున్నారు . సెక్యూరిటీ సిబ్బంది సేవలు సంస్థ ఉద్యోగుల భద్రతకే కాకుండా , సంస్థను సందర్శించే ప్రతీ ఒక్కరికి మొదటి అనుభూతికి కూడా అద్దం పడతాయని సెక్యూరిటీ సిబ్బంది సేవలను కొనియాడారు . ఈ సమావేశంలో బ్రాండిక్స్ సంస్థ పరిపాలనా విభాగం ప్రతినిధులు శ్రీరామ్ , నాయుడు ,రాజు , రఘు , సెక్యూరిటీ ఏజెన్సీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు .

ముగిసిన విద్యా ఉపాసన అడ్వాన్స్డ్ కోర్సు

విశాలాంధ్ర -సబ్బవరం: మండలంలోని దేవిపురంలో శ్రీయంత్ర మహామేరు ఆలయంలో ఈనెల 3వ తేదీ నుండి 9వ తేదీ వరకు శ్రీ విద్యా ఉపాసన అడ్వాన్స్డ్ కోర్సు నిర్వహించారు. బుధవారం ఘనంగా ముగిసినట్లు దేవిపురం నిర్వాహకులు కందర్ప ప్రభాకర్ తెలిపారు.

ఈ ఉపాసనలో దేశం లో ముంబై, పుణె, హైదరాబాద్ , ఢిల్లీ వంటి వివిధ ప్రాంతాలనుండే గాక యుఎస్ఏ, ఆస్ట్రేలియా, దుబాయ్, ఇటలీ, డెన్మార్క్ మొదలగు ఇతర దేశాలనుండి వచ్చిన నుండి వచ్చిన మొత్తం 24 మంది విద్యార్థులు ఈ అడ్వాన్స్డ్ శ్రీ విద్యా ఉపాసనలో దశమహా విద్యలు, నవావరణ అర్చనలు, హోమ విధానాలు నేర్చుకొని అద్భుత అవకాశానికి మహదానందం చెందారు. దేవీపురం గురుమాత కు, మర్తి రాధ, కందర్ప రమ ఆచార్యులకు కృతజ్ఞతతో ధన్యవాదాలు తెలియ జేశారు.

వంగరను వీడిన గజరాజుల గుంపు

విశాలాంధ్ర - వంగర: ఎట్టకేలకు గజరాజుల గుంపు వంగరను వీడి పక్క నున్నటువంటి మన్యం పార్వతీపురం జిల్లా బలిజిపేట మండలంలో గల పోలినాయుడు వలస పెద్దంపేట గ్రామ కిచేరుకొన్నాయి. మండలంలో 15 రోజులు తిష్ట వేసిన ఏనుగులు గుంపు బుధవారం కొండ చాకరాపల్లిని వీడి పోలినాయుడువలస పెద్దింపేటగ్రామ సమీపంలో సంచరిస్తున్నాయి. మద్దువలస, వంగర, భాగంపేట, శ్రీహరిపురం, మగ్గూరు, ఓని అగ్రహారం, ఎం.సీతారాంపురం, తలగాం, కొప్పర కొత్తవలస, సరసనపల్లి, కొండచాకరాపల్లి, రుషింగిలోగ్రామాల్లో చెఱకు, పామాయిల్, మొక్కజొన్న, అరటి, వరి నారు మల్లు తదితర పంటలు, యంత్రాలను ధ్వంసం చేశాయి. ఏనుగుల విధ్వంసంలో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. జిల్లాలో గజరాజులు బీభత్సం సృష్టిస్తున్నాయి. జనావాసాల మధ్య సంచరిస్తూ స్థానికులను బెంబేలెత్తిస్తున్నాయి. యథేచ్ఛగా పంటలను ధ్వంసం చేస్తున్నాయి. ఏనుగుల దాడి కారణంగా ప్రాణనష్టం కూడా సంభవిస్తున్న నేపథ్యంలో ఈ జిల్లా,మండల వాసులు మరింత ఆందోళన చెందుతున్నారు.

వరకట్న వేధింపులకు పాల్పడిన నిందితులకు 1 సం. సాధారణ జైలు, జరిమానా

మహిళా పిఎస్ డిఎస్పీ ఆర్.గోవిందరావు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: విజయనగరం మహిళా పోలీసు స్టేషనులో 2021సం. లో నమోదైన వరకట్న వేధింపుల కేసులో నిందితులు ముగ్గురికి ఒక సం. సాధారణ జైలు, రూ.51వేలు జరిమానా విధిస్తూ విజయనగరం జె.ఎఫ్.సి.ఎం. (స్పెషల్ మొబైల్ కోర్టు) న్యాయమూర్తి పి.బుజ్జి తీర్పు వెల్లడించినట్లుగా విజయనగరం మహిళా పిఎస్ డిఎస్పీ ఆర్.గోవింద రావు తెలిపారు. వివరాల్లోకి వెళ్ళితే.. విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం చినబూరాడపేట గ్రామానికి చెందిన యడ్ల మహలక్ష్మికి గజపతినగరంకు చెందిన ఎన్ని రామకృష్ణతో 2019సం. లో వివాహం జరిగిందని, వివాహ సమయంలో రూ.8 లక్షలు కట్నం,4 తులాలు బంగారు వస్తువులను, రూ. 50వేలు సారిసామాన్లు కానుకగా తన కన్నవారు ఇచ్చిరని, వివాహం అనంతరం

భర్త ఎన్ని రామకృష్ణ, అతని తల్లిదండ్రులు చిన్నయ్య, సత్యవతిలు అదనంగా మరో రూ.2 లక్షలు కట్నంగా తీసుకురావాలని ఫిర్యాదిని శారీరకంగా, మానసికంగా వేధింపులకు పాల్పడడంతో మహిళా పోలీసు స్టేషనులో జూలై 19 ,2021 న ఫిర్యాదు చేశారన్నారు. యడ్ల మహాలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి మహిళా పిఎస్ ఎస్ఐ బి.గణేష్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసి, నిందితులను అరెస్టు చేసి, కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు.కోర్టు విచారణలో భర్త ఎన్ని రామకృష్ణ (ఎ-1), అత్త ఎన్ని సత్యవతి (ఎ-2) మరియు మామ ఎన్ని చిన్నయ్య (ఎ-3) వరకట్న వేధింపులకు పాల్పడినట్లుగా రుజువు కావడంతో నిందితులు ముగ్గురికి ఒక సం.సాధారణ జైలు, రూ.51 వేలు జరిమానా విధిస్తూ విజయనగరం జె.ఎఫ్.ఎం.సి. (స్పెషల్ మొబైల్ కోర్టు) న్యాయమూర్తి పి.బుజ్జి తీర్పు వెల్లడించారని మహిళా పిఎస్ డిఎస్పీ తెలిపారు. ఈ కేసులో పోలీసువారి తరుపున ఎపిపి వి.విజయలక్ష్మి వాదనలు వినిపించగా, కేసును అప్పటి ఎస్ఐ బి. గణేష్ దర్యాప్తు చేయగా, కోర్టు కానిస్టేబులు వై. పూర్ణ సాక్షులను సకాలంలో కోర్టు లో హాజరుపర్చారని మహిళా పిఎస్ డిఎస్పీ ఆర్.గోవిందరావు తెలిపారు.

నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా పెట్టాలి

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: జిల్లాలో వివిధ పోలీసు స్టేషనుల్లో పని చేస్తున్న పోలీసు అధికారులతో జిల్లా పోలీసు కార్యాలయంలో మాసాంతర నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ వకుల్ ఉందల్ నిర్వహించి, దర్యాప్తులో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్, ఎన్.డి.పి.ఎస్., పోక్సో, అట్రాసిటీ, మిస్సింగు, రోడ్డు ప్రమాద కేసులను, లాంగ్ పెండింగు కేసులను సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపీఎస్ మాట్లాడుతూ - ప్రజలకు శక్తి యాప్ గురించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ఇందుకు శక్తి టీమ్స్ మరింత విస్తృతంగా పని చేయాలన్నారు. కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థినులకు సెల్ఫ్ డిఫెన్సు టెక్నిక్స్ నేర్పించేందుకు శక్తి వారియర్స్ టీమ్స్ ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలన్నారు. అదృశ్యం కేసుల్లో వ్యక్తులను ట్రేస్ చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పోలీసు స్టేషను పరిధిలో ఆటో డ్రైవర్ల వివరాలు సేకరించి, నేర ప్రవృత్తి కలిగిన ఆటో డ్రైవర్లుపై ప్రత్యేకంగా నిఘా పెట్టాలన్నారు. కళాశాలలు, స్కూల్లో ఈగల్ క్లబ్స్ సుఏర్పాటు చేసేందుకు సంబంధిత పోలీసు అధికారులు ఈగల్ బృందాలకు సహకారాన్ని అందించాలన్నారు. మహిళలపై జరిగే అఘాయిత్యాలపై పోలీసు స్టేషనుకు వచ్చే ఫిర్యాదులపై వెంటనే కేసులు నమోదు చేయాలన్నారు. పోలీసు స్టేషనుకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని, స్టేషనులో ఫిర్యాదుదారులు వేచి ఉండకుండా చూడాలన్నారు.హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తులపై నిఘా పెట్టాలని, ప్రతీ వారం వారిని స్టేషనుకు పిలిపించి, కౌన్సిలింగు నిర్వహించాలన్నారు. నేరాలు జరగకుండా రాత్రి పెట్రోలింగు, గస్తీనిముమ్మరం చేయాలని, గస్తీకి వెళ్ళే పోలీసు సిబ్బంది తప్పనిసరిగా లారీ, టార్చ్ లైట్లు, విజిల్ ఉండాలని, వాహనాలకుసైరన్ ఉండే విధంగా చూడాలన్నారు. గస్తీ సమయాల్లో దేవాలయాలు, చర్చిలు, మసీదులు, బ్యాంకులు,ప్రభుత్వకార్యాలయల పై నిఘా పెట్టాలన్నారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు జరగకుండా హైవే పెట్రోలింగు వాహనాలు చర్యలు చేపట్టాలన్నారు.గంజాయి అక్రమ రవాణ నియంత్రణపై దృష్టి పెట్టాలని, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నాలుగు చెక్ పోస్టులు వద్ద నిరంతరం వాహన తనిఖీలు చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వివిధ పోలీసు స్టేషన్లులో నమోదై, దర్యాప్తులో ఉన్న ఎస్సీ, ఎస్టీ కేసులు, పోక్సో కేసులు, ఎన్డీపిఎస్, మిస్సింగు, 194 బి.ఎన్.ఎస్. కేసులు, మహిళలపై జరుగుతున్న దాడుల కేసులను, గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులను జిల్లా ఎస్పీ సమీక్షించి, దర్యాప్తు పెండింగులో ఉండుటకు గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొని, దర్యాప్తు పూర్తి చేయుటకు అధికారులకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ దిశా నిర్దేశం చేసి, గ్రేవ్ కేసుల్లో 60 రోజుల్లోగా అభియోగ పత్రాలు దాఖలు చేయాలని అధికారులను జిల్లా ఆదేశించారు. వివిధ రకాలైన పోలీసు విధులను సమర్ధవంతంగా నిర్వహించి, గంజాయి, చోరీలు నియంత్రించుటలోను, లోక్ అదాలత్లో

ఎక్కువ కేసులను డిస్పోజ్ చేయుట లోను, దర్యాప్తు కేసులను తగ్గించుటలోను, సిసిటిఎన్ఎస్లో కేసుల వివరాలను సకాలంలో అప్లోడ్ చేయుటలో ప్రతిభ కనబర్చిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా పత్రాలను ప్రదానం చేసారు. ఈ నేర సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి జి.భవ్యరెడ్డి, చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు, మహిళా పిఎస్ డిఎస్పీ ఆర్.గోవిందరావు, డిటిసి డిఎస్పీ ఎం.వీరకుమార్, న్యాయ సలహాదారులు వై.పరశురాం, పలువురు సిఐలు, వివిధ పోలీసు స్టేషనుల్లో ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.